వ్యాస కౌముది



మనభారతం డా.వల్లూరుపల్లి శివాజీరావు

# 131
# మహాత్మా గాంధి-38



*పంజాబ్ రాష్ట్రానికి Lieutenant-Governor గా ఉన్న Michael O'Dwyer తనకు లభించిన తప్పుడు స మాచారంతో Martial Law ప్రకటించి తన దిగువ స్థాయి అధికారి కల్నల్ Reginald Dyer తో జలియన్ వాలా బాగ్ నర మేధం జరగటానికి కారణభూతుడయ్యాడు. అతని శేష జీవితం, పంజాబ్ సింహం ఉద్ధం సింగ్ చేతిలో ఆయన హత్య గురించి ఈ సంచికలో తెలుసుకుందాము.*

ఉద్ధం సింగ్

1899 లో డిశంబర్ 26 న లాహోర్ కు 130 మైళ్ళు దూరంలో ఉన్న Sunam పట్టణంలో నివాసమున్న Tehal సింగ్, Narain కౌర్ దంపతులకు Uddham సింగ్ జన్మించాడు. ఇతని కంటే అతని అన్న సాధు సింగ్ 2 ఏళ్ళు పెద్దవాడు. ఉద్ధం సింగ్ 3 ఏళ్ల వయస్సులో అతని తల్లి మరణించితే, అప్పటినుంచీ సోదరులి ద్దరూ తండ్రికి కూలి పనులలో సహకరించేవారు. 1907 అక్టోబర్ లో తండ్రి మరణించిన తరువాత ఈ బాలుర మేనమామ వీరిని ఒక అనాధ ఆశ్రమంలో చేర్చటం జరిగింది. అప్పుడు షేర్ సింగ్ తన పేరును '**ఉద్ధం** సింగ్' గా మార్చుకున్నాడు. '**ఉద్ధం**' అంటే పంజాబీ భాషలో '**తిరుగుబాటు**'. 1917 లో ఉద్ధం సింగ్ జ్యేష్ఠ సోదరుడు మరణించటం జరిగింది.

కొద్ది రోజుల తరువాత 18 ఏళ్ల ఉద్ధం సింగ్ బ్రిటిష్-ఇండియన్ సైన్యంలో చేరినప్పుడు అతనికి అధికారులు ఒక చిన్నపాటి ఉద్యోగం ఇచ్చి మొదట ఇరాక్ లోని Basra నగరానికి, ఆ తరువాత బాగ్దాద్ పంపించారు. అచ్చట ఆతను

వడ్రంగి పని, మరి కొన్ని చిన్న చిన్న పనులు చేయటం జరిగింది. ఆ పనులు అతనికి నచ్చక 1919 ప్రారంభంలో ఉద్యోగం వదలిపెట్టి అమృతసర్ లోని అనాథాశ్రమంలో చేరాడు.

1919 ఏప్రిల్ 10 న **రౌలట్ చట్టం** ను దేశం అంతా వ్యతిరేకించిన అనేక కాంగ్రెస్ నాయకులను బ్రిటిష్ ప్రభుత్వం జైళ్లలో పెట్టటం జరిగింది. ఆ సమయంలో అమృతసర్ పోలీసులు పంజాబ్ నాయ కులు డా. సత్యపాల్, Dr. Saifuddin Kitchlew లను అరెస్టు చేసి జైలులో పెట్టగా ప్రజలలో తీవ్ర అలజడి చెలరేగి, అది 3 రోజుల తరువాత (ఏప్రిల్ 13 న) జలియన్ వాలా బాగ్ నరమేధానికి దారితీసింది.

ఆ రోజున జలియన్ వాలా బాగ్ లో 20,000 పైచిలుకు గుమిగూడిన నిరాయుధ పంజాబీలలో ఉధం సింగ్ కూడా ఉన్నాడు. అనాధ ఆశ్రమం నుంచి వచ్చిన అతను, అతని స్నేహితులు బాగ్ లో ఉన్న వారికి మంచినీళ్లు అందిస్తున్నారు. Dyer ఆజ్ఞ మేరకు నిరాయుధులైన పౌరుల మీద సైనికులు తుపాకులు కాల్చినప్పుడు ఉద్ధం సింగ్ అదృష్టవశాత్తు తప్పించుకోవటం జరిగింది.

ఆ దుర్ఘటన స్వయంగా చూసిన ఉద్ధం సింగ్ అప్పటినుంచి విప్లవ రాజకీయాలలో పాల్గొనటం ప్రారంభించాడు. క్రమ క్రమంగా అతను 1927 నుంచి 20 ఏళ్ల భారతీయ విప్లవకారుడు భగత్ సింగ్ తో జత కలిసి కొన్ని బ్రిటిష్ ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలలో పాల్గొనటం జరిగింది. ఆ సమయంలో పేరొందిన విప్లవకారుడు **భగత్ సింగ్** కోరిక మీద Ghadar Party లో చేరి తనతో పాటు 25 మంది అనుయాయులను కూడా చేర్చాడు. అప్పటి నుంచి తుపాకులు, మందుగుండు సామగ్రి సేకరించటం మొదలుపెట్టాడు. ఉద్ధం సింగ్ చర్యలను గమనించి పోలీసులు అతనిని అరెస్టు చేసి 5 ఏళ్ళు కారాగార శిక్ష వేయటం జరిగింది.

1931 లో మార్చి 23 వ తేదీ రాత్రి భగత్ సింగ్ లాహోర్ జైలులో ఉరి తీయబడిన తరువాత జైలు అధికారులు ఉద్ధం సింగ్ ను జైలు నుంచి విడుదల చేశారు. అయినా అతని కదలికలను పంజాబ్ పోలీసులు నిరంతరం గమనిస్తూనే ఉన్నారు. 1932 లో అతను రహస్యంగా కాశ్మీర్ పారిపోయి, అక్కడ నుంచి పోలీసుల కళ్ళు కప్పి జర్మనీ చేరాడు. అక్కడనుంచి 1934 లో అతను లండన్ చేరుకున్నాడు. లండన్ లో ఒక భారతీయుల హోటల్ లో ఉద్యోగం సంపాదించి, అప్పటి నుంచి ఉద్ధం సింగ్ Michael O'Dwyer ను హత్య చేసేందుకు ప్రణాళికలు రచించాడు. ఆ సమయంలో లండన్ కు 100 మైళ్ళు దూరం లో ఉన్న Coventry పట్టణంలో ఉన్న Indian Workers' Association సభ్యులతో అనుబంధం పెంచుకుని వారి సమావేశాలకు హాజరయ్యాడు.

### ఉద్ధం సింగ్ చేతిలో Michael O'Dwyer మరణం

1920 జూన్ 24 న బ్రిటిష్ ప్రతిపక్ష Labour Party నాయకులు భారతావనిలోని ఆంగ్లేయ అధికారులు జరిపిన "క్రూరమైన మరియు అనాగరిక చర్యలను" (cruel and barbarous actions) తీవ్రంగా ఖండించ టం జరిగింది. ఈ ఘాతుకానికి కారణభూతులైన O'Dwyer, వైస్రాయ్ Montagu-Chelmsford, ఇతర అధికారులను న్యాయస్థానంలో విచారించి, వారికి కఠిన శిక్షలు వేసి వారి ఉద్యోగాలనుంచి తొలగించ మని లేబర్ పార్టీ ప్రభుత్వాన్ని గట్టిగా డిమాండ్ చేసింది. ఈ చర్యలతో పాటు Rowlatt చట్టాన్ని రద్దు చేయమని కూడా కోరింది. పార్లమెంట్ సభ్యులు జలియన్ వాలా బాగ్ లో మరణించిన అమృతసర్ వాసులకు నివాళులర్పించారు. ప్రతిపక్ష విమర్శలకు స్పందించి వెంటనే బ్రిటిష్ ప్రభుత్వం O'Dwyer ను ఉద్యోగం నుంచి తొలగించటం జరిగింది. అప్పటికి ఆయన వయస్సు 56 ఏళ్ళు.

1940 మార్చి 13 వ తేదీన East India Association and the Central Asian Society సమావేశంలో Michael O'Dwyer లండన్ లోని Caxton Hall లో ఉపన్యాసం చేయవలసిన విషయం ఉద్ధం సింగ్ కు తెలిసింది. వెంటనే అతను తన భార్య పేరుతో ఒక టిక్కట్ తీసుకుని ఉపన్యాస హాలులో ప్రవేశించాడు. చేతిలో ఒక పుస్తకం కూడా ఉంది. అందులో కొన్ని పేజీలు ఒక రివాల్వర్ రూపంలో కత్తిరించి ఆ ఖాళీలో ఒక రివాల్వర్ ను దాచిపెట్టాడు. అతను ఆ రివాల్వర్ ను ఒక సైనికుడి వద్ద కొనటం జరిగింది.

ఉద్ధం సింగ్ హాలులోకి వచ్చి ఒక ఖాళీ కుర్చీలో కూర్చున్నాడు. O'Dwyer ఉపన్యాసం ముగిసిన తరువాత ఉద్ధం సింగ్ లేచి వేదికవద్దకు వెళ్లి తన రివాల్వర్ తో అయనకు దగ్గరగా వెళ్లి రెండు సార్లు కాల్చా డు. ఒక గుండు O'Dwyer గుండెలోకి దూసుకుపోగా, రెండవ గుండు ఆయన కుడి ఊపిరితిత్తు లలోకి ప్రవేశించింది. ఫలితంగా వెంటనే O'Dwyer మరణించాడు. అదే రివాల్వర్ తో ఉద్ధం సింగ్ మరి కొంత మంది బ్రిటిష్ అధికారులమీద కాల్చగా 5 గురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే పోలీసులు ఉద్ధం సింగ్ ను పట్టుకుని అరెస్ట్ చేసి ఏప్రిల్ 1 వ తేదీన దక్షిణ లండన్ లోని Brixton జైలుకు తరలించారు.

పోలీసులు ఈ దారుణ హత్యకు కారణాలు అడుగగా అతని సమాధానం ఇలా ఉంది. "నాకు O'Dwyer పై పగ ఉంది; నా పగకు అసలు కారణం ఆయన ఒకప్పుడు నా దేశస్థుల మీద జరిపిన దారు ణమైన దమన కాండ; నాకు మరణ భీతి లేదు; దాని కోసం హృద్ధాప్యం వచ్చే వరకు ఎందుకు వేచి ఉం డాలి?.....O'Dwyer శరీరంలోకి రెండు గుళ్ళు పంపించాను; నేను పిస్తోలును ఒక సైనికుడినుంచి కొన్నా ను; నా తల్లిదండ్రులు నేను 3, 4 ఏళ్ళు ఉన్నప్పుడే

మరణించారు...... ఈ కాల్పుల్లో దురదృష్టవశాత్తు O'Dwyer ఒకడే మరణించాడు; ఇంకా ఎక్కువమంది మరణిస్తారనుకున్నాను."

జైలులో ఉన్నప్పుడు ఉద్ధం సింగ్ తనను తాను "**రామ్ మొహమ్మద్ సింగ్ ఆజాద్**" (Ram Mohammad Singh Azad) అని పిలుసుకునేవాడు. ఇందులో మొదటి మూడు పేర్లు **హిందూ**, **ముస్లిం**, **సిఖ్** మతాలకు ప్రతీకలు; చివరి పేరు (**ఆజాద్**) స్వాతంత్రానికి ప్రతీక" అని అందరికి చెప్పటం జరిగింది.

**కోర్టులో ఉద్ధం సింగ్ విచారణ, పగ, తదితర విషయాలు, మరణ శిక్ష**

కోర్టు విచారణకు వేచి ఉన్నప్పుడు ఉద్ధం సింగ్ 42 రోజులు నిరాహార దీక్ష చేశాడు. కొన్ని సార్లు జైలు అధి కారులు అతనికి బలవంతంగా తినిపించారు. జూన్ 4 వ తేదీన Old Bailey లోని Central Criminal Court, లో Justice Atkinson ముందు విచారణ ప్రారంభమైంది. ఈ కేసులో ఉధం సింగ్ తర పున **V.K. Krishna Menon**, St John Hutchinson ప్రాతినిధ్యం వహించారు. ప్రభుత్వం తరఫున బారిస్టర్ G.B. McClure వాదించటం జరిగింది.

న్యాయస్థానంలో ఉద్ధం సింగ్ ను O'Dwyer హత్యకు ప్రేరణ, అసలు కారణం ఏమిటి అని న్యాయమూర్తి అడుగగా అతని సమాధానం ఇలా ఉంది. "నాకు ఆయనమీద తీవ్రమైన పగ ఉంది; దానికి ఆయన అర్హుడు; నిజమైన నేరస్థుడు అతనే; అతనిలో నా దేశస్థులను నాశనం చేయాలనే దురా లోచన ఉంది; అందుకని అతని నా కసి తీరా నలిపి వేశాను; 21 ఏళ్లుగా ప్రతీకారం తీర్చుకోవడానికి ప్రయత్నిస్తున్నాను; ఇప్పుడు ఆయనను తుడిచిపెట్టినప్పుడు నాకు చాలా సంతోషంగా ఉంది; మరణా నికి భయపడలేదు; నేను నా దేశం కొరకు మరణించటానికి ఎల్లప్పుడూ సిద్ధమే; బ్రిటిష్ పాలనలో నా దేశస్థులు ఆకలితో మరణిస్తున్నారు; ఆంగ్లేయులు రాక ముందు నాదేశం ఎంతో ప్రపంచంలోనే అతి ధనిక, సుసంపన్నమైన దేశం; మీ ఆంగ్లేయ ప్రభుత్వాన్ని ఎదిరించటం నా కర్తవ్యం."

న్యాయమూర్తి వద్ద ప్రవేశపెట్టినప్పుడు ఉద్ధం సింగ్ ఈ విధంగా మాట్లడటం జరిగింది: "బ్రిటిష్ సామ్రాజ్యవాదం నశించుగాక! భారతావనిలో శాంతి లేదని మీరు అంటుంటారు; దానికి కారణం మీరు మాకు ప్రసాదించిన బానిసత్వం; అసలైన నాగరికత అని పిలిచుకునే మీ '**దుష్ట నాగరికత**' మా దేశానికి మురికి, కుళ్ళు తీసుకు వచ్చింది; ఫలితంగా అత్యుత్తమ నాగరికతకు ప్రతినిధులైన మమ్ములను బాని సలుగా చేశారు; ఒక్కసారి మీ చరిత్ర చదువుకోండి; అది చదివితే మీరు సిగ్గుతో చావాలి; మేధావులమని భావించే మీరు యదార్ధానికి రక్తం పీల్చే జలగలు; నాగరికులమని చెప్పుకునే మీరు అంతులేని రక్త దా హం గల లం...కొడుకులు (bastards)."

అప్పుడు న్యాయమూర్తి అతని మాటలకు అడ్డు వచ్చి "నేను ఇప్పుడు మరణ శిక్ష విధించగల ను...." అని అన్నప్పుడు ఉద్ధం సింగ్ బోనును బలంగా గుద్దుతూ స్వరం పెంచి ఇలా "*నేను మరణానికి భయపడను; అసలు చావుకే కాదు, దేనికీ భయపడను; దాని గురించి అస్సలు చింతించను.... నేను ఒక ప్రయోజనం కోసం చనిపోతున్నాను; ఈ బ్రిటిష్ సామ్రాజ్యంవల్ల నా దేశస్తులు ఎంతో నష్ట పోతున్నా రు; మీనుండి నా మాతృభూమిని విడిపించాలి; నేను పోయిన తరువాత నా స్థానంలో వేలాది, లక్షలా ది నా దేశస్థులు మీ మురికి కుక్కలను తరిమివేసి నా దేశానికి స్వాతంత్రం తీసుకువస్తారు. విముక్తిని కలిస్తారు.....*"

ఉద్ధం సింగ్ తన మాటలను కొనసాగిస్తూ న్యాయమూర్తి, కోర్టులో అందరి వైపు తిరిగి ఇలా పలి కాడు "*నేను బ్రిటిష్ న్యాయస్థానంలో బ్రిటిష్ జ్యూరీ ముందు నిలబడియున్నాను; మీరు, మీ అధికారులు నాదేశం వెళ్లి ఏదో గొప్ప చేశారని మీకు బహుమతులు ఇచ్చి, సత్కారాలు జరిపి, మీ దేశం తిరిగివచ్చిన తరువాత మిమ్ములను House of Commons లో కుర్చో పెడతారు; మేము, నాదేశస్తులు ఇక్కడకు వస్తే మరణ శిక్షలు విధిస్తారు. నేను దానిని ఆనందంగా స్వీకరిస్తాను;.... మీ మురికి కుక్కలు భారతదేశం వచ్చి సంపదనంతా దోచుకుపోతారు. మిమ్ములను తరిమికొట్టే రోజు త్వరలోనే ఉంది. అప్పుడు మీ బ్రిటిష్ సామ్రాజ్యవాదం పేలి పోతుంది.... నా దేశంలో నివసించే పేద స్త్రీలను, పిల్లలను మీ మెషిన్ గన్స్ కాల్చి చంపుతాయి. అప్పుడు మీకు ప్రజాస్వా మ్యం, మీ క్రైస్తవ బోధన లు గుర్తుకు రావా?*"

ఉద్ధం సింగ్ ఆవేశంతో ఇంకా తన వాదనను కొనసాగించాడు: "*నేను బ్రిటిష్ ప్రభుత్వం గురించి మాట్లాడుతున్నాను; బ్రిటిష్ పౌరుల గురించి మాట్లాడటం లేదు; నిజానికి నాకు నాదేశంలోకంటే బ్రిటిష్ దేశంలోనే ఎక్కువమంది స్నేహితులున్నారు. బ్రిటిష్ పనివాళ్లు, కార్మికుల యెడల నాకు చాలా సానుభూతి ఉంది. కాని నేను ఈ బ్రిటిష్ సామ్రాజ్యవాద ప్రభుత్వానికి మాత్రమే వ్యతిరేకిని.*"

"*ఈ మీ దేశంలో సామాన్య ప్రజలు, ముఖ్యంగా కార్మికులు చాలా బాధలు అనుభవిస్తున్నారు; దీ నికి కారణం ఈ అధికారమదంతో ఉన్న మురికికుక్కలే, ఈ పిచ్చి ఎక్కిన జంతువులే. వీరికి భారతదేశం అంటే బానిసత్వం, దోచుకోవటం, చంపటం, సర్వం నాశనం చేయటం; ఇవన్నీ మీ ప్రజలకు తెలియవు; వారికి తెలియకుండా జాగ్రత్తలు తీసుకుంటారు; వార్తాపత్రికలు ప్రచురించవు. మాకు మాత్రం పూర్తిగా మా దేశం లో ఏమి జరుగుతోందో తెలుసు.*"

ఉద్ధం సింగ్ మాటలను వినలేని న్యాయమూర్తి అతనిని నోరు మూసుకోమని గట్టిగా మంద లించాడు. అయినా మన భారత వీరుడు ఇలా కొనసాగించాడు. “*నీవు నన్ను ఏమి చెప్పదలచుకున్నావో అది చెప్పమని ఆజ్ఞాపించావు. అదే చెప్తున్నాను. నా దేశంలో ఏమి జరుగుతోందో దానిని వినటానికి నీకు, మీ కుక్కలకు అది నచ్చటంలేదు.*”

చివరకు ఉద్ధం సింగ్ తన కళ్ళజోడు జేబులో పెట్టుకుని బోనునుంచి బయటకు వెళుతూ హిందీ లో గొంతెంత్తి బిగ్గరగా “Down with British Imperialism! Down with British dirty dogs!” (బ్రిటిష్ సామ్రాజ్యవాదం నశించుగాక! మీ బ్రిటిష్ కుక్కలు నశించు గాక!) అని బిగ్గరగా అరిచాడు.

బోనును విడిచి వెళ్ళుతూ ఉద్ధం సింగ్ ప్రభుత్వ న్యాయవాది (G.B. McClure) దగ్గరకు వెళ్లి అత ని మీద ఉమ్మి వేసి కోర్టు నుంచి బయటకు వెళ్లి పోవటం జరిగింది.

[ఈ వివరణలు బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్నందువల్ల ఆ న్యాయమూర్తి వీటిని పత్రిక లకు విడుదల చేయకూడదని ఆదేశించటం జరిగింది. అందువల్ల 50 ఏళ్లకు పైగా ఈ ఉద్ధం సింగ్ ఉప న్యాసాన్ని ప్రభుత్వం విడుదల చేయలేదు. Birmingham లోని Shaheed Udham Singh Welfare ట్రస్ట్ సభ్యులు ఈ ఉపన్యాసాన్ని ప్రభుత్వం బయట పెట్టాలని చాలాకాలం ప్రచారం నిర్వహించారు. ఈ కృషి ఫలితంగా బ్రిటిష్ ప్రభుత్వం ఉధం సింగ్ కు సంబంధించిన కోర్టు ఫైళ్లను 1996 లో బయట పెట్టింది.]

వాదోపవాదాలు పూర్తి అయిన తరువాత O'Dwyer ను హత్య చేసినందుకు 41 ఏళ్ల ఉద్ధం సింగ్ కు కోర్టు మరణ శిక్ష విధించింది. 1940 జులై 31 వ తేదీన Pentonville కారాగారంలో Albert Pierrepoint అతనిని ఉరి తీయటం జరిగింది. లండన్ కు ఉత్తరం వైపున ఉన్న Pentonville లోనే అతని శరీరం పాతిపెట్టబడింది.

ఈ వార్త తెలియగానే మరుసటి రోజు (1 August) ఉద్ధం సింగ్ జన్మ స్థలం Sunam పట్టణ ప్రజలు ఆయనకు నివాళులు అర్పించి, సంతాప సభలు నిర్వహించి, ఊరేగింపులు నిర్వహించి, ఆయన విగ్ర హాలు, స్మారక చిహ్నాలు నెలకొల్పి తమ ప్రేమను తెలియజేశారు.

### ఉద్ధం సింగ్ వారసత్వం (Legacy)

1974 లో పంజాబ్ రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు, శాసన సభ్యుడు, రాష్ట్ర కాంగ్రెస్ అధ్యక్షుడు Sadhu Singh Thind బ్రిటిష్ ప్రభుత్వంతో చర్చలు జరిపి ఉద్ధం సింగ్ అవశేషాలను (చితా భస్మం) స్వయంగా వెంట ఉండి భారతదేశానికి తీసుకురావటం జరిగింది. ఈ శవ పేటికను 1974 లో ఆగష్టు 2 వ తేదీన అప్పటి ప్రధాన మంత్రి ఇందిరా గాంధి, కేంద్ర మంత్రి శంకర్ దయాళ్ శర్మ, పంజాబ్ ముఖ్యమంత్రి జైలు సింగ్ స్వీకరించటం జరిగింది. ఈ చితా భస్మాన్ని 7 భాగాలు చేసి, కలశాలలో (urns) నింపి, 5 కలశాలను హరి ద్వార్ (హిందువుల పుణ్యస్థలం), Kiratpur Sahib (సిఖ్ మత

పుణ్యస్థలం), Rauza Sharif, (మహ్మదీయుల పుణ్యస్థలం), Sunam (ఉద్ధం సింగ్ జన్మస్థలం) కు పంపించటం జరిగింది. ఒక కలశాన్ని జలి యన్ వాలా బాగ్ మ్యూజియంలో, రెండు కలశాలను Sunam లోని Shaheed Udham Singh Arts College లైబ్రరీ లో ఉంచటం జరిగింది.

ఆ తరువాత కొన్నాళ్ళకు అతని అవశేషాలు జలియన్ వాలా బాగ్ లో భద్రపరచబడ్డాయి.

1. 1999లో ఏప్రిల్ 14 వ తేదీన ఉద్ధం సింగ్ శత జయంతి సమయంలో Anandpur Sahib Foundation తరఫున పంజాబ్ ముఖ్యమంత్రి, శిరోమణి అకాళీ దళ్ అధ్యక్షుడు ప్రకాష్ సింగ్ బాదల్ ఈ స్వాతంత్ర సమరయోధుడికి Nishan-e-Khalsa పురస్కారం మరణాంతర (Posthumous Award) ప్రదానం చేయటం జరిగింది.
2. అదే సంవత్సరంలో అమృతసర్ లోని జలియన్ వాలా బాగ్ సమీపంలో లో ఒక ప్రదర్శనశాల (మ్యూజియం) ఉద్ధం సింగ్ కు అంకితం చేయటం చేయబడింది.
3. పంజాబ్ లోని Sangrur జిల్లాలోని Sunam పట్టణంలో ఉన్న ఉద్ధం సింగ్ పూర్వీకుల గృహం ప్రదర్శన శాల (మ్యూజియం) గా మార్చబడింది. ఆయనకు సంబంధించిన 30 ఉత్తరాలు ఇందులో ప్రదర్శించటం జరిగింది.
4. ఉద్ధం సింగ్ పూర్వీకుల జన్మ స్థలం Sunam పట్టణం పేరు ‘Sunam Udham Singh Wala’ గా మార్చ బడింది.
5. ఉద్ధం సింగ్ కు సంబంధించిన ఛాయా చిత్రాలు (movies) 4 విడుదల అయ్యాయి. అవి: జలియన్ వాలా (1977), Shaheed Uddham Singh (1977), Shaheed Uddham Singh (2000), Sardar Uddham (2021).
6. ఉత్తరాఖండ్ రాష్ట్రంలో సెప్టెంబర్ 1995 లో ఒక ప్రాంతానికి ఉద్ధం సింగ్ పేరు పెట్టటం జరిగింది.
7. రాజస్థాన్ లోని Anupgarh పట్టణంలోని ఒక రహదారి కూడలికి Shaheed Udham Singh చౌక్ గా పేరు పెట్టబడింది.
8. పంజాబ్, హరియాణా రాష్ట్రాలు ఉద్ధం సింగ్ మరణించిన రోజు (జులై 31) ప్రజా సెలవు దినంగా (public holiday) పాటిస్తున్నాయి.
9. 2018 మార్చి 13 వ తేదీన జలియన్ వాలా బాగ్ ప్రధాన ద్వారము (entrance) వద్ద ఉద్ధం సింగ్ విగ్ర హం స్థాపించబడింది.



ఉద్ధం సింగ్




ఉద్ధం సింగ్ విగ్రహం

------------------

*సశేషం*

*ఖిలాఫత్, గోరక్షణ గురించి గాంధీజీ జరిపిన ఉద్యమాల విశేషాలను వచ్చే సంచికలో తెలుసుకుందాము.*

COMMENTS